ఇంజక్షన్ వికటించి 9వ తరగతి బాలుడి మృతి

బాలాజీ నర్సింగ్ హోమ్‌కు నోటీసులు జారీ చేసిన టీజీఎంసీ

తొర్రూరు, ఫిబ్రవరి 8 : ఇంజక్షన్ వికటించి ఈ నెల 5న 9వ తరగతి విద్యార్థి మృతిచెందిన ఘటనపై తెలంగాణ వైద్య మండలి స్పందించింది. తొర్రూరు పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందిన 14 ఏళ్ల బాలుడు ఇంజక్షన్ వేసిన కొద్ది సేపటికే మృతిచెందాడు. ఈ ఘటనపై తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) తీవ్రంగా స్పందించింది. వైద్య మండలి అధికారులు రిజిస్ట్రార్ డాక్టర్ డీ లాలయ్య, డాక్టర్ మహేశ్‌కుమార్ దర్యాప్తు చేపట్టి చికిత్స అందించిన డాక్టర్ పీ వికాస్, కన్సల్టెంట్ డాక్టర్ బాల్నే పూర్ణిమ, బాలాజీ నర్సింగ్ హోమ్ మెడికల్ డైరెక్టర్‌కు నోటీసులు జారీచేశారు. ఈ ముగ్గురు వారం రోజుల్లోగా వ్యక్తిగతంగా హాజరై లిఖిత పూర్వక వాంగ్మూలం, బాలాజీ నర్సింగ్ హోమ్ అనుమతి పత్రాలు, డాక్టర్ల ధ్రువపత్రాలు (రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు) సమర్పించాలని ఆదేశించారు.

నకిలీ వైద్యులపై ఫిర్యాదు ఎలా చేయాలి?

తెలంగాణ వైద్య మండలి నకిలీ వైద్యులపై జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తుంది. బాధితులు antiquackery tsmc@onlinetsmc.in ఈ మెయిల్, లేదా వాట్సాప్ నంబర్ 9154382727కు ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని టీజీఎంసీ ప్రజాసంబంధాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేశ్‌కుమార్ వెల్లడించారు.

క్రీడాకారులతో ఉద్యోగులు, మాజీ ఎమ్మెల్యే రెడ్యా

ఉగ్గంపల్లిలో ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

చిన్నగూడూరు, ఫిబ్రవరి 8: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉందని మాజీ ఎంపీ మాలోత్ కవిత, అడిషనల్ డైరెక్టర్ (ఐ అండ్ పీఆర్) డీఎస్ జగన్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లికి చెంది వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకొని శనివారం నిర్వహించారు. ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్కచోట చేరి ఆత్మీయంగా పలకరించుకొని, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. రెండు రోజుల పాటు హైస్కూల్ స్థాయి విద్యార్థులకు గోర్ కబడ్డీ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. వారు మాజీ ఎమ్మెల్యే రెడ్యాతో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. ఉగ్గంపల్లికి చెందిన పలువురు ఉన్నతస్థాయి ఉద్యోగులుగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసి గ్రామానికి గుర్తింపు తెచ్చారన్నారు. ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న, డిప్యూటీ సెక్రటరీ (ట్రైబల్ వెల్ఫేర్ హైదరాబాద్) వెంకన్న ఉన్నారు.

విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీ మేరకు విద్యారంగానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఎదుట టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ స్వయంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 15శాతం నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ కేవలం 7శాతం మాత్రమే కేటాయించారని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్లో అయినా విద్యకు పెద్ద పీట వేయాలన్నారు. మైస శ్రీనివాసులు, బలాష్ని రమేశ్, భాస్కర్, నాగరాజు, జనార్ధన్, భిక్షపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

★ Hiring marketing executives & technicians for Solar company experience & freshers can apply Quadegre /IT/Diploma Ph: 9618290901
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR,** Aged 26 yrs, Occu: House Wife, R/o. H.No. 7-3, Kasimpally Village, Bhupalpally Mandal, Jayashankar Bhupalpally Dist. My name Changed from **USAKAMALLA BHULAXMI**, to **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR**, for all purposes.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

FLAT FOR SALE

★Appartment Flat for Sale in Karunya Homes, 5th Floor, 850 Sq.ft., Siddhartha Nagar, Fatima Nagar, Kazipet, Price: Rs. 30 Lakhs. Contact through Whatsapp message: 9440509659.
NT-08565

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైతును రాజు చేసిన కేసీఆర్

- కాంగ్రెస్ మెడలు వంచైనా హామీలు అమలు చేసేలా పోరాడుతాం
- మండలిలో బీఆర్ఎస్ విప్ సత్యవతిరాథోడ్
- నియామకం తర్వాత తొలిసారిగా రావడంతో ఘన సన్మానం

కురవి: ఎమ్మెల్సీ సత్యవతిని సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

కురవి, ఫిబ్రవరి 8: తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతును రాజు చేశారని ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా నియామకం అయ్యాక తొలిసారి కురవి మండల కేంద్రానికి శనివారం వచ్చిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్‌కు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. తొలుత మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం బయట విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పద్నాలుగు నెలలుగా ఏదైనా చేస్తుందా అని చూశారని, కానీ మోసం చేసిందన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించలేదని, ఇప్పటివరకు 30సార్లు ఢిల్లీకి వెళ్లాడని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ బీసీలను మరోసారి మోసం చేయబోతోందన్నారు. కాంగ్రెస్ చేసిన సర్వే తప్పులతడకగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మెడలు వంచైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు బాదె నాగయ్య, ఐలి నరహరి, బోడ శ్రీను, అల్లూరి కిషోర్‌వర్మ, గుగులోత్ నెహ్రూనాయక్, బోజ్యానాయక్, భిక్షరెడ్డి, బత్తిని వెంకన్న, పెద్ది వెంకన్న, దారావత్ అర్జున్, భద్రు, వీరన్న, యానాల గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. కాగా, కురవి మండలం అయ్యగారిపల్లికి చెందిన మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ బజ్జూరి ఉమా పిచ్చిరెడ్డి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకోగా ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ పరామర్శించారు. శాసన మండలిలో విప్‌గా నియమితులైన తర్వాత తొలిసారి మండలానికి రాగా పలువురు నాయకులు శాలువాతో సత్కరించారు. నల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి మృతిచెందగా విషయం తెలుసుకుని మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

సత్యవతిరాథోడ్‌కు శుభాకాంక్షలు

దంతాలపల్లి: శాసన మండలిలో బీఆర్ఎస్ విప్‌గా నియామకమైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్‌ను శనివారం కురవి మండలం గుండ్రాతిమడుగులో బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు రాము గౌడ్, ఆది మల్లయ్య, మోహన్, యాకన్నగౌడ్, వెంకన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ కవిత

గుండెపోటుతో మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి మృతి

పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు

కురవి, ఫిబ్రవరి 8: మండలంలోని నల్లెల్ల గ్రామానికి మూడుసార్లు సర్పంచ్, రెండుసార్లు ఉప సర్పంచ్, కురవి సొసైటీ చైర్మన్, అనేకసార్లు సొసైటీ డైరెక్టర్, మానుకోట ఆఫీసర్స్ క్లబ్ శాశ్వత కార్యదర్శి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా సేవలు అందించిన యర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి(76) గుండెపోటుతో శనివారం మృతిచెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు రాజేశ్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి – రచనారెడ్డి (ప్రముఖ న్యాయవాది), కుమార్తె రోహిణి ఉన్నారు. సుధాకర్‌రెడ్డి మృతిచెందిన విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు పార్థివదేహాన్ని సందర్శించారు. పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్సీలు సత్యవతిరాథోడ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, బండి పుల్లయ్య, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఆలయ చైర్మన్ కొర్సు రవీందర్‌రెడ్డి, జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, గుగులోత్ రవినాయక్, మాజీ జడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, డీవై గిరి, బాదావత్ రామునాయక్, ఎడ్ల వేణు, కృష్ణమూర్తి, గుగులోత్ నెహ్రూనాయక్, బాదె నాగయ్య, నరహరి, బోడ శ్రీను, చంద్రారెడ్డి, దీపక్, మల్లయ్య, భిక్షమయ్య, తోట రమేశ్ పాల్గొన్నారు.

25ఏళ్ల తర్వాత తండ్రి అంత్యక్రియల్లో కూతురు

తండ్రి సుధాకర్‌రెడ్డి అంత్యక్రియల్లో కూతురు రోహిణి 25 ఏళ్ల తర్వాత పాల్గొన్నారు. ఆమె ప్రేమించి పెళ్లి చేసుకోగా కుటుంబంతో సంబంధాలు తెగిపోయాయి. తండ్రి మృతిచెందిన విషయం తెలుసుకొని ఆమె, భర్త, పిల్లలతో వచ్చారు. తండ్రి పార్థివదేహంపై పడి ఆమె రోదించిన తీరు చూసిన స్థానికులు కన్నీరు పెట్టారు.

బీసీల అణచివేతకు కాంగ్రెస్ కుట్రలు

చిన్నగూడూరు: దేశ జనాభాలోనే అత్యధికంగా ఉన్న బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం అణిచివేతకు కుట్రలు చేస్తోంది. కులగణన సర్వే పేరుతో బీసీల సంఖ్య తక్కువగా చూపుతూ తప్పుడు లెక్కలతో బీసీలకు అన్యాయం చేస్తే సహించబోం. కాంగ్రెస్ పెద్దలు కావాలనే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. వారి తీరు మార్చుకోకపోతే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుంది. మరోసారి సమగ్ర కుల గణన చేపట్టి బీసీల జనాభా అధికారికంగా ప్రకటించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

– దుండి మురళి, మండల ముదిరాజ్ సంఘం నాయకుడు, పగిడిపల్లి, చిన్నగూడూరు మండలం

బీసీ కుల గణన మళ్లీ చేపట్టాలి

దంతాలపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేసిన కులగణన రద్దుచేసి మళ్లీ చేపట్టాలి. కుల గణన పేర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. రాష్ట్రంలో మొత్తం బీసీ జనాభా 60శాతానికి పైగా ఉంది. కానీ ప్రభుతం అసెంబ్లీలో చెప్పిన లెక్కల ప్రకారం బీసీ జనాభా తగ్గిందని, ఓసీ జనాభా పెరిగిందని తప్పుడు లెక్కలు చూపింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలను బయటపెట్టాలి. బీసీ కులగణనలో పారదర్శకత లేదు. నామమాత్రంగానే సర్వే చేసి బీసీ జనాభాను కావాలనే తక్కువ చేసి చూపారు. బీసీలకు అన్యాయం చేయాలని చూడడం సరికాదు.

– అంకం సోమేశ్వర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం దంతాలపల్లి మండల అధ్యక్షుడు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

డోర్నకల్, ఫిబ్రవరి 8: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికి తీయాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం చిల్కోడు జడ్పీ హెచ్ఎస్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం వీరభద్రరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ స్థాయి బోధనాభ్యసన సామగ్రి మేళాలో ముఖ్య అతిథిగా డీఈవో పాల్గొని మాట్లాడారు. గురుకుల పాఠశాలలు ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. డీఈవోను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఏఎంవో ఆజాద్, ఎంఈవో అంగోత్ లక్ష్మా, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాందరావు, ఉపాధ్యాయులు అంగోత్ రమేశ్, విద్యాసాగర్, వీరన్న, పద్మ, అబ్దుల్ అజీజ్, సాయిబాబా, బాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డు ద్వారా బోధన చేయాలి

మహబూబాబాద్ రూరల్: ఉపాధ్యాయులు ఐఎఫ్‌పీ, డిజిటల్ బోర్డు ద్వారా బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తూ విద్య అంశాలను పరిశీలించారు. ప్రధానంగా 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఈ డిజిటల్ బోధన చేయాలన్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. క్వాలిటీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్, అప్పారావు, రోటయ్య, సిరినాయక్ పాల్గొన్నారు.

దామరవంచలో మెడికల్ క్యాంపు

మెడికల్ క్యాంపులో వైద్యులు

గూడూరు, ఫిబ్రవరి 8: మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి మురళీధర్ ఆధ్వర్యంలో క్యాంపు ఏర్పాటు చేయగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను పరీక్షించారు. అవరసమైన వారికి మందులు అందించారు. పాఠశాలలు, హాస్టల్‌లోని వంటగదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు, వంటపని వారితో మాట్లాడారు. వంటగదిని శానిటేషన్ చేసుకోవాలని చెప్పారు. వైద్యులు లక్ష్మీనారాయణ, సుధీర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రావణ్, రామకృష్ణ, హరిసింగ్, యమున పాల్గొన్నారు. కాగా, దామరవంచ గురుకులాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ పరిశీలించి పాఠశాలలోని ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

మణుగూరు ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ పునరుద్ధరించాలి

గార్ల, ఫిబ్రవరి 8: గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ పునరుద్ధరించాలని అన్ని రాజకీయపార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష నాయకుల సమావేశం జరిగింది. మణుగూరు ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ విషయంలో పునరుద్ధరణకు ఎంపీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో కట్టెబోయిన శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాస్, విమల్‌కుమార్ జైన్ పాల్గొన్నారు.

నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

గార్ల, ఫిబ్రవరి 8: సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండల కేంద్రంలోని విద్యుత్ అధికారులు నాలుగు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ విజయ్‌కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఏఈ మహేందర్ బాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



వీరు (ఫైల్)

దంతాలపల్లి, ఫిబ్రవరి 8: ట్రాక్టర్‌ను బైక్‌తో ఢీకొన్న ప్రమాదంతో ఒకరు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ జన్నయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తి మండలం చంద్రుతండాకు చెందిన బాదావత్ వీరు(49) మరిపెడ నుంచి దంతాలపల్లి వైపు తన బైక్‌పై వస్తుండగా దంతాలపల్లి శివారు పత్తి మిల్లు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. తీవ్రగాయాలై వీరు మృతిచెందాడు. కుమారుడు సతీష్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు జన్నయ్య తెలిపారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

పలు హాస్టల్స్‌లను తనిఖీ చేసిన కలెక్టర్

భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

గూడూరు, ఫిబ్రవరి 8: నాణ్యమైన ఆహారం అందించి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ హాస్టల్ వార్డెన్లు, వర్కర్లను ఆదేశించారు. శనివారం సాయంత్రం మండలంలోని బాలికల ఆశ్రమ, బాలుర ఆశ్రమ, కస్తూరిబా, దామరవంచ గురుకులాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్స్‌లోని వంటగదులు, ఆహారం, శుభ్రత, విద్యార్థులను హాస్టల్స్‌లో పరిస్థితులు గురించి ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం ఆహారం, రుచికరమైన వేడి పదార్థాలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు అందించేలా కృషి చేయాలని సూచించారు. నిత్యం ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ వహించాలని, వంటగదులను నిత్యం శానిటేషన్ చేసి, శుభ్రంగా చేసుకోవాలని ఆదేశించారు.

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి డబ్బులు అందిస్తున్న మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి

కేసముద్రం, ఫిబ్రవరి 8: అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్య ఖర్చుల కోసం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన బొగ్గల రాజేశ్–హేమలత దంపతులు రూ.3.20లక్షలు విరాళాలుగా సేకరించి శనివారం గ్రామంలో బాధిత కుటుంబానికి అందించారు. మహబూబాబాద్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన గార వినోద్‌కుమార్– విజయ దంపతుల కుమార్తె విశృత ప్రియాన్ని రక్తానికి సంబంధించి అరుదైన వ్యాధితో బాధపడుతున్నది. నెలకు సుమారు రూ.30వేలకు పైగా ఖర్చవుతోంది. వైద్యం చేయించేందుకు డబ్బులు లేకపోవడంతో వినోద్‌కుమార్– విజయ దంపతులు కుమార్తె వైద్య ఖర్చులకు సాయం చేసి ఆదుకోవాలని మండలానికి చెందిన రఘు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న బొగ్గల రాజేశ్ – హేమలత దంపతులు స్పందించి చిన్నారి తండ్రి వినోద్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి చలించి పోయారు. దాతల నుంచి సేకరించిన రూ.3,15,000ను బాధితులకు అందించారు. హాజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి బాధితులకు రూ.5వేలు అందజేశారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు లింగాల పిచ్చయ్య, మోడెం రవీందర్‌గౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, గండి శ్రీనివాస్, బొగ్గుల నాగయ్య, పొడేటి దినేష్, డొనికెని నాగేశ్వరరావు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి

గార్ల, ఫిబ్రవరి 8: విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, పోక్సో చట్టం, వాహన చట్టం, బాల కార్మికులు నిరోధక చట్టం, వరకట్న చట్టాలు కలిగి ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్ల వాడకం తగ్గించాలన్నారు. న్యాయసేవాధ్యులు మల్లయ్య, సీఐ భూక్యా రవికుమార్, ఎస్సై రియాజ్ పాషా, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఉషారాణి పాల్గొన్నారు.

కురవిలో లాడ్జీల తనిఖీ

కురవి, ఫిబ్రవరి 8: మండల కేంద్రంలోని లాడ్జీలు, వసతిగృహాలను ఎస్సై సతీష్ ఆధ్వరంలో ఏఎస్సై వెంకన్న, సిబ్బంది శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. యజమానులకు కౌన్సెలింగ్ చేశారు. వచ్చేవారి వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, గుర్తింపు కార్డు లేకుండా రూంలు ఇవ్వొద్దని సూచించారుసూచించారు.

మహిళ అనుమానాస్పద మృతి

దంతాలపల్లి, ఫిబ్రవరి 8: మహిళ అనుమానాస్పదంగా మృతిచెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బీ జన్నయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బీరిశెట్టిగూడెంకు చెందిన మిడతపల్లి ఉప్పలమ్మ (48) శుక్రవారం రాత్రి మృతిచెందింది. సంతానం లేకపోవడంతో మనస్తాపంతో మృతిచెందినట్లు సోదరుడు రమేశ్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ఇంటి స్థలం కబ్జాకు యత్నిస్తున్నారంటూ..

కుటుంబంతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : తన ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కంబాలపల్లికి చెందిన నీలం కృష్ణయ్య కోరాడు. శనివారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు పద్మ, పృథ్వీ, కావ్యతో నిరసన తెలిపాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. 1998లో అదే గ్రామానికి చెందిన నూకల ముత